

2లో..

# విద్యార్థుల ఔదార్యం..

వృద్ధులతో గోల్డెన్ ఓక్ పాఠశాల చిన్నారులు

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 209 మంగళవారం | 20 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



5లో

# ప్రశ్నించే తూటా తోట పవన్..

**అవినీతి బీఆర్ఎస్‌కు చుక్కలు చూపించిన కాంగ్రెస్ యువ నేత**

**హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ప్రాణం తీసే ప్లాన్**

**దాడి జరిగి నేటికి సంవత్సరం**

తోట పవన్.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పరిచయం అక్కరలేని పేరు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెమటలు పట్టించి, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు చుక్కలు చూపించిన పేరు ఇది. యువ ప్రతిపక్ష నాయకుడి పాత్రను సమర్థవంతంగా పోషించిన క్రమంలో చావుకు దగ్గరగా వెళ్లి మృత్యువు నోట్లో తలపెట్టి వచ్చిన మృత్యుంజయుడు. వరంగల్ నగర సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ బీఆర్ఎస్ నేతలకు పంటికింద రాయిలా మారిన పవన్ తోట ప్రశ్నించే తూటాగా పేరు తెచ్చుకున్నాడు. ఆయనపై దాడి జరిగి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కథనం..

-వరంగల్ వాయిస్, హనుమకొండ

# మేయర్‌ను దించుడే..!



వివరాలు 2లో..

వరంగల్ మహా నగర పాలక సంస్థలో రాజకీయాలు హీటెక్కాయి. మేయర్ గుండు సుధారాణి తీరుపై సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది. అభివద్ధిని విస్మరించిన ఆమెను గద్దె దించాల్సిందేనంటూ బాహాటంగా ప్రకటిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ఆమెపై బహిరంగంగా విమర్శలకు దిగుతుంటే సొంత పార్టీ నేతలుమాత్రం అవిశ్వాసానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమె బీఆర్ఎస్ లో ఉన్నా గత కొంత కాలంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేయర్ అహంకారపూరిత ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పలువురు కార్పొరేటర్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో రహస్య భేటీ నిర్వహించినట్లు సమాచారం. మేయర్ నగరాభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని, వాటిపై ప్రశ్నిస్తే కార్పొరేటర్లను చిన్నచూపు చూస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యేతో వారి గోడును వెళ్లబుచ్చుకున్నట్లు ప్రచారం సాగుతోంది. మొత్తంగా మరో సారి వరంగల్ మేయర్ సుధారాణిపై అవిశ్వాస తీర్మానం తెరపైకి రావడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. -వరంగల్ వాయిస్, ప్రధాన ప్రతినిధి

- అవిశ్వాసానికి సిద్ధపడుతున్న సొంత పార్టీ నేతలు
- అభివృద్ధిని విస్మరించారంటూ విమర్శలు
- సమస్యలు పట్టించుకోరనే అపవాదు
- అహంకారపూరిత ధోరణిపై పెదవి విరుపు
- కార్పొరేటర్లను చిన్నచూపు చూస్తున్నారంటూ ఆవేదన
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కర్పోరేటర్ల భేటీ

# జనసంద్రం

- అమ్మవార్ల దర్శనానికి పోటెత్తిన భక్తజనం
- ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న మేడారం
- బంగారంతో నిండుకున్న గద్దెలు
- కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్



8లో..

# మేయర్‌ను దించుడే..!



- అవిశ్వాసానికి సిద్ధపడుతున్న సొంత పార్టీ నేతలు
- అభివృద్ధిని విస్మరించారంటూ విమర్శలు
- సమస్యలు పట్టించకోరనే అపవాదు
- అహంకారపూరిత ధోరణిపై పెదవి విరుపు
- కార్పొరేటర్లను చిన్నచూపు చూస్తున్నారంటూ ఆవేదన
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కర్పోరేటర్ల రహస్య భేటీ

**వరంగల్ వాయిస్, ప్రధాన ప్రతినిధి :** వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి తీరుతో సొంత పార్టీ నేతలే విసిగిపోతున్నారు. కాలనీ సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం.. వారితో మాట్లడేందుకు కనీసం సమయం ఇవ్వకపోవడంతో తీవ్ర అంసృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానికులెవ్వరూ తన ఇంటికి రాకూడదంటూ హుకుం జారీ చేయడంపై మండిపడుతున్నారు. డివిజన్ లో సమస్యలు పేరుకుపోతున్నా పట్టించుకునేవారే కరువయ్యారంటున్నారు. మేయర్ తీరుతో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చలేకపోతున్నామంటూ స్థానిక బీఆర్ ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని సుధారాణిని మేయర్ పీఠంపై కూర్చోబెడితే కనీస విశ్వాసం లేకుండా పోయిందని, అందుకే ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టి గద్దె దించడమే లక్ష్యమని ఓ కార్పొరేటర్ తెలిపారు. ఎలాగైనా ఆమెను మేయర్ పీఠం నుంచి దించుతామని శపథం చేస్తున్నారు.



## అవిశ్వాసం తప్పదు..

మా పార్టీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆమె పార్టీలో ఉన్నా.. మారినా.. అవిశ్వాసం పెట్టి తీరుతామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. మేయర్ వ్యవహార శైలితో విసిగిపోయిన పలువురు కార్పొరేటర్లు చల్లాతో రహస్య భేటీ నిర్వహించారు. ఎన్నో కష్టాలకు ఓర్చి బీఆర్ఎస్ కార్యకర్తలు గుండు సుధారాణిని మేయర్ చేశారు. బల్దియా సమస్యలు దేవుడెరుగు..కనీసం కాలనీ సమస్యలు కూడా ఆమె పట్టించుకోకపోవడంతో స్థానిక బీఆర్ ఎస్ నాయకులు తలెత్తుకోలేక పోతున్నారన్నారు. ఆమె తీరుతో కార్పొరేటర్లను తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. మేయర్ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదంటూ చల్లా ధర్మారెడ్డి ప్రకటిస్తున్నారు. ఆమె అవినీతిని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే కార్పొరేటర్లు రెండు సార్లు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అందరి అభిప్రాయాలు తీసుకొని త్వరలోనే మేయర్ పై అవిశ్వాసం పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

## కాంగ్రెస్ సై..

గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి పై అవిశ్వాసానికి కాంగ్రెస్ నేతలు సైతం సై అంటున్నారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు కాంగ్రెస్ లోకి సుధారాణి రాకను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఆమెపై అవిశ్వాసానికే మొగ్గ చూపుతున్నారు. అదే విధంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సైతం మేయర్ పై అవిశ్వాసానికి పావులు కదుపుతున్నారు.

## అధిష్ఠానం ఆరా..

మేయర్ సుధారాణి తీరుపై అధిష్ఠానం ఆరా తీస్తున్నట్లు తెలిసింది. అసలు మేయర్ పై బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఎందుకు అసంతృప్తితో ఉన్నారు. ఆమె ఎవరెవరినీ కలుస్తున్నారు. పార్టీలోనే కొనసాగుతారా.. ? పార్టీ వీడుతారా అనే అంశాలపై ఆరా తీసినట్లు సమాచారం. అంతేకాకుండా, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డితో కార్పొరేటర్ల భేటీ అయిన విషయంపై కూడా ఆరా తీసినట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, దాస్యం వినయ్ భాస్కర్, అరూరి రమేస్ సైతం మేయర్ తీరుపై గుర్రుగా ఉన్నారు. ఇప్పటికే మేయర్ పార్టీ మారుతారంటూ ప్రచారం జరుగుతోందని, ఆమె పార్టీలో కొనసాగినా.. మారినా అవిశ్వాసం తప్పదని చెబుతున్నారు. బీఆర్ఎస్ మెజార్టీ కార్పొరేటర్లతోపాటు ఆమెను వ్యతిరేకించే కార్పొరేటర్లను కలుపుకుని పోతామని పేర్కొన్నారు. కాగా, అహంకారి మేయర్ మాకొద్దని, ప్రజలను కలవరని, కార్పొరేటర్లతో మాట్లాడారని, అభివృద్దిని విస్మరించారని అలాంటి ఆమె మేయర్ పదవిలో కొనసాగే అర్హత లేదని పలువురు కార్పొరేటర్లు హెచ్చరిస్తున్నారు. అభివృద్ధిని విస్మరించిన మేయర్ పై అవిశ్వాసం పెట్టి తీరాల్సిందేనని, ఆమె మేయర్ పీఠం నుంచి దించాల్సిందేనని విపక్ష నేతలు సైతం డిమాండ్ చేస్తున్నారు.

## గులాబీ జెండా మోస్తారా..? కాంగ్రెస్‌లో చేరుతారా?

కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నది. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న గుండా సుధారాణికి మేయర్ గా అవకాశం కల్పించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలోనే మేయర్ వెళ్లి మంత్రి సీతక్కను కలవడం.. రహస్య మంతనాలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీనికితోడు ఆమె గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆమె గులాబీ జెండా మోస్తారా..? లేక కాంగ్రెస్ లో చేరుతారా? ప్రచారం ఊపందుకుంది. దీంతో మేయర్ వ్యవహార శైలీపై అసంతృప్తితో ఉన్న పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధంచేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆమె పార్టీలో కొనసాగినా.. కాంగ్రెస్ లో చేరినా అవిశ్వాసం మాత్రం తప్పదని స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నారు. అయితే, తాను కాంగ్రెస్ లో చేరడంద్వారా అవిశ్వాస గండం నుంచి గట్టెక్కవచ్చని భావించినా మేయర్ కు సీన్ రివర్స్ అయింది. తానొకటి తలిస్తే దైవమొకటి తలిచినట్లు.. ఇప్పుడు సొంత పార్టీ నేతలు దూకుడు పెంచడంతో ఆమె కంటి మీద కునుకు లేకుండా అవుతోంది. మేయర్ వ్యవహార శైలితో తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# విద్యార్థుల ఔదార్యం..

### వృద్ధులతో గోల్డెన్ ఓక్ పాఠశాల చిన్నారులు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికీ సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఫిబ్రవరి 20 మంగళవారం శివనగర్ లోని గోల్డెన్ ఓక్ స్కూల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంటా రవి కుమార్ సూచన మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగశాయిపేటలోని ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులతో మమేకమై వారి మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం, కిరాణ సామాగ్రిని విరాళంగా అందించారు. అదే విధంగా వృద్ధులకు పండ్లను పంచి పెట్టారు. ఈ దినోత్సవం సందర్భంగా సామాజిక న్యాయం, పేదరికం, పేదలకు సహాయం చేయడానికి నిధులు సేకరించడం, వృద్ధాప్యంలో వృద్ధులు అనుభవించే సమస్యలు సామాజిక న్యాయం యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్ మాట్లాడుతు సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధవ్యాలు ఏర్పాటు చేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పడం విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం ప్రతి దేశం బాధ్యత అన్నారు. దీని కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోహర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్రంపహాడ్ జాతరలో కలెక్టర్

### పనులను పర్యవేక్షించిన సిక్తా పట్నాయక్





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ జాతర పనులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం పరిశీలించారు. రేపటి నుంచి నాలుగు రోజుల పాటు ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు చేసిన ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శాఖల వారిగా అధికారులతో సమీక్షించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలను, పబ్లిక్ టాయిలెట్స్ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ శాఖ వారికి తగు సూచనలు చేశారు. పూర్తయిన పనులను వివిధ శాఖలతో సమీక్షించారు. రెడ్ క్రాస్ హనుమకొండ వారు జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కలిసి ప్రారంభించారు. వివిధ మండలాలనుంచి వచ్చిన అధికారులకు వారు చేయవలసిన డ్యూటీ పనులను నిర్వర్తించడంలో తగు సూచనలు చేశారు. రాబోవు నాలుగు రోజులు చాలా జాగ్రతగా విధులు నిర్వర్తించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకార్యం కలుగ కూడదని అధికారులకు తగు అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఆత్మకూరు సీఐ సంతోష్, ఈవో శేషగిరి, పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డి, ఎస్ఆర్ఎస్పి డీఈ వేణుగోపాల్, ఎలక్ట్రిసిటీ ఏఈ రవికుమార్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి రేషన్ కార్డు పై 14 రకాల సరుకులు పేద ప్రజలకు అందించి ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత క్యాంపియన్ భాగంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ సభ్యత్వం చేర్పించారు. అనంతరం రాజన్న మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాల వల్ల కష్టజీవుల జీవన ఆదాయం బాగా పడిపోయి పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్రం కాల రాస్తుందని వారన్నారు. రెక్కల కష్టంపై ఆధారపడిన నిరుపేదలకు జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి, వ్యవసాయ కార్మికులు గుగ్గిళ్ల లక్ష్మమ్మ, వీరస్వామి, సైదమ్మ, ఇద్దమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# వ్యాస రచనలో హిమాన్నుకు ద్వితీయ బహుమతి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల చార్ బౌలీకి చెందిన ఏడో తరగతి విద్యార్థి హిమాన్ను వ్యాసరచన పోటీల్లో ద్వితీయ బహుమతిని సాధించాడు. చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినోత్సవ సంబరాలను పురస్కరించుకొని శివాజీ మహారాజ్ యువసేన వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల చారుబౌలి కి చెందిన విద్యార్థి హిమాన్ను ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, ఉపాధ్యాయులు పోగు అశోక్, కవిత, బాలగంగాధర్ తిలక్ హరికృష్ణ ఆరే రమేష్ లక్ష్మి స్వప్న, ఇఫ్తికార్ అలీ, తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మేడారం జాతర కోసం వివిధ ప్రాంతాల్లోని ప్రజలు వాహనాలలో తరలి వెళ్తున్నందున రోడ్డు ప్రమాదాలను నివారించుటకు గాను ప్రతి వాహన చోదకుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మూలమలుపుల వద్ద ముందస్తు హెచ్చరిక బోర్డులను పెట్టి ఫ్లెక్సీ లను శాయంపేట పోలీసులు ఏర్పాటు చేశారు. మాందారిపేట సెంటర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి వాహన చోదకులు వాహనాలను నిదానంగా నడిపి తిరిగి క్షేమంగా వారి గమ్యాన్ని చేరుకోవాలని శాయంపేట ఎస్సై డి.దేవేందర్ కోరారు.

# అగ్రం పహాడ్ జాతరలో ఉచిత ఆరోగ్య శిబిరం

## ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడడమే కాకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ కు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. రక్తదానమే కాకుండా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ అభ్యున్నతికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోనే ఉత్తమ రెడ్ క్రాస్ గా హనుమకొండను నిలిపిన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మా పాలకవర్గం సహకారంతో రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే సమ్మక్క సారక్క జాతర, అగ్రంపహాడ్ లో ప్రతిసారి ఆరోగ్యశిబిరం నిర్వహించి భక్తులకు, ప్రజలకు ఈ ఐదు రోజులు డాక్టర్లు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, డాక్టర్ యం.శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ హెచ్.సంధ్యారాణి, బిల్ల రమణారెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, డీఎంహెచ్ఓ, డా.మదన్ మోహన్, తహసీల్దార్, ఎంపీడీఓ, సీఐ, ఎస్ఐ, రెడ్ క్రాస్ డాక్టర్ డా.టి. మదన్ మోహన్ రావు, ఫార్మసిస్ట్ గంగాధర్, అధికారులు, భక్తులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీపీఆర్ఓపై చేసింది విచారణ మాత్రమే

## రాష్ట్ర సమాచార శాఖ డీడీ ప్రసాద్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కలెక్టరేట్ లోని పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) కార్యాలయంలో విచారణ నిమిత్తం వచ్చిన అధికారిని మీడియా వివరణ కోరగా రాష్ట్ర సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిపై రాష్ట్ర కార్యాలయంలో ఒక వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఆ ఫిర్యాదును స్వీకరించి మహబూబాబాద్ జిల్లా డీపీఆర్వో కల్వల శ్రీనివాస్ వద్ద నుంచి వివరాలు తీసుకొని, సంబంధిత శాఖలో నేటితో రెండు రోజుల విచారణ చేపట్టామన్నారు. అంతే తప్ప నిన్న తామేమి పత్రికా ప్రకటన విడుదల చేయలేదన్నారు. కానీ కొందరు అత్యుత్సాహంతో అసలు విషయాన్ని వక్రీకరించి వార్త ప్రచురణ చేయడం దురదృష్టకరమన్నారు. ఈ విషయం కూడా సమాచార శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని, ఇది శాఖాపరమైన విచారణ మాత్రమేనని, అంతే గానీ పూర్తి సమాచారం కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లాలే తప్ప తాను చర్యలు తీసుకుని సస్పెండ్ చేసే అధికారం లేదన్నారు. తన వద్ద నుంచి ఎలాంటి సమాచారం తీసుకోకుండా పత్రికా విలేకరులు అలాంటి వార్త వేయడం దురదృష్టకరమని, సంయమనం పాటించి సమాచారం తెలుసుకొని వార్త ప్రచురించాలని హితవు పలికారు.

# బొడ్రాయి వార్షికోత్సవ వేడుకల ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలో ఈనెల 24, 25న నిర్వహించే బొడ్రాయి వార్షికోత్సవ వేడుకల ఏర్పాట్లు చేయుటకు మంగళవారం స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు, పూజా కార్యక్రమాల కోసం భక్తుల సౌకర్యార్థం బొడ్రాయి వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి టెంట్ హౌజ్, సౌండ్, లైటింగ్ నిర్వాహకులు, సన్నాయి మేళం వారితో చర్చించి వారికి సూచనలు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మాలె నాగేశ్వర్ రావు, ఘనపురపు అంజయ్య, ఎడ్ల రమేష్, ఎడ్ల వేణుమాధవ్, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, కర్పూరపు గోపి, జంగాల సదాశివుడు, తునగర్ ఈశ్వర్, ఆకుల నవీన్ పాల్గొన్నారు.

# ఏజెన్సీలో కూంబింగ్ వెంటనే నిలిపివేయాలి




**వరంగల్ వాయిస్, బయ్యారం :** ఈనెల 14న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ తో పాటు నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు ఆ తర్వాత నుండి వందలాది మందితో ఏజెన్సీలో కూంబింగ్ నిర్వహిస్తూ, గ్రామాలపై దాడులు చేస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఊకె పద్మ, మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు అన్నారు. పూసపల్లి కుట్రకేసును, అక్రమ అరెస్టులు, కూంబింగ్ లను నిరసిస్తూ మంగళవారం బయ్యారంలో బైక్ ర్యాలీ, బస్టాండ్ సెంటర్ లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ పాలనలో నిర్బంధం కొనసాగుతోందని, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శితో సహా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరిపై కాంగ్రెస్ ప్రభుత్వం పూసపల్లి కుట్ర కేసును బనాయించిందని వారు అన్నారు. ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తున్నా పోలీసుల వైఖరిలో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. అరెస్టు చేసిన వారిని రోజుల తరబడి స్టేషన్ లో నిర్బంధిస్తున్నారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అరెస్టును ఆసరా చేసుకొని పార్టీ కేంద్ర రాష్ట్ర నాయకులైన చంద్రన్న, సాదినేని వెంకటేశ్వరరావు, గోవర్ధన్, గౌని ఐలయ్య, మోకాళ్ల మురళీకృష్ణ, సీతారామయ్య, సాగర్ తో సహా సంబంధంలేని అనేక మందిపై కుట్ర కేసు బనాయించారని అన్నారు. టేకులగూడెంలో గ్రామాన్ని దిగ్బంధనం చేసి, జరుగుతున్న పెండ్లిని ఆపు చేసి కల్తీ విష్ణురావును అప్పగించాలని ప్రజలపై ఒత్తిడి చేశారని అన్నారు. రాజ ద్రోహం లాంటి కాలం చెల్లిన చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రయోగించటం సిగ్గుచేటని వారన్నారు. కొండన్నను 16న అరెస్టు చేసి ఇంతవరకు కోర్టుకు అప్పగించలేదని, పొమ్మయ్య, తొగరు కొమరయ్య, కల్తీ విష్ణురావులను గత 4 రోజుల క్రితం పోలీసులు అదుపులో తీసుకొని ఎక్కడ ఉంచింది కూడా తెలియనీయటం లేదని అన్నారు. తక్షణమే వారిని విడుదల చేయాలని, ఏజన్సీలో పోలీస్ కూంబింగ్ ను నిలిపివేయాలని పద్మ, నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. పూసపల్లి కుట్రకేసును ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షుడు గౌని భద్రయ్య, ఏఐకేయంయస్ నాయకులు పాక వెంకన్న మెంగు భగవాన్, గుండెబోయిన లింగమల్లు, నూతక్కి భూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
మంగళవారం 20, ఫిబ్రవరి 2024
www.warangalvoice.net

# చెరువులు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు



## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** చెరువులు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు, గోపాలపురం, బంధం చెరువు, కంబాల చెరువులను అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో , డేవిడ్, నీటిపారుదల, మున్సిపాలిటీ, రెవిన్యూ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించి పర్యవేక్షించారు. గోపాలపురం వద్ద కలెక్టర్ గృహ నివాసితులతో మాట్లాడారు. కంబాలపల్లి, బంధం చెరువు లకు ఎఫ్ టీఎల్ ఫిక్స్ చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, నిజం చెరువు కు ఎఫ్.టీఎల్ ఫిక్స్ చేయాలని నీటిపారుదల, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, ఏడీ సర్వేయర్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ నర్సింహమూర్తి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, మున్సిపల్ డీఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మను నమ్ముకుంటే అన్నీ సుఖాలే



**వరంగల్ వాయిస్, రేగొండ :** అమ్మను నమ్ముకుంటే అన్ని సూఖలే కలుగుతాయని రేణుకా మాతా ఆశీస్సులతో ప్రజలందరినీ చల్లగా చూడాలని గౌడ సంఘం నాయకులు మాతను వేడుకున్నట్లు తెలిపారు. రేగొండ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ 17వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మోడెం ఉమేష్, గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ అభిషేక అలంకరణ కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు నరేష్ ఆచార్యులు మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో పాటు మండల వాసులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో దూపదీప నైవేద్యాలను సమర్పించి, పాలాభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, అమ్మవారి గుడికి యువ నాయకులు మాడగని సురేష్, నరేష్ బ్రదర్స్ వారి తండ్రి జ్ఞాపకార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయ ముఖ ద్వార బోర్డ్ ను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు గౌడ కుల సంఘం అధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా రేణుకా ఎల్లమ్మ తల్లి నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు మాడగనీ శంకర్ గౌడ్, కత్తి శంకర్, పొడిటి సుదర్శన్, రవి, మాడగానీ సారయ్య, గండి శంకర్ గౌడ్, గండి తిరుపతి గౌడ్, బండి సోమయ్య గౌడ్, తడుక వెంకన్న, గాజర్ల తిరుపతి గౌడ్, బండి కొమరయ్య, కమలాకర్ గౌడ్, బండి శ్రీను గౌడ్, అగయ్య, యూత్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎల్ఓసీ అందజేత



**వరంగల్ వాయిస్, జఫర్గఢ్ :** అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం జఫర్ గఢ్ మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన అమంచ మురళి రూ.1,50,000 లక్షా యాభై వేల రూపాయల ఎల్ఓసీ పత్రాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి భాదితులకు అందజేశారు.

## డీఎస్పీని సత్కరించిన గిరిజన సంఘాల నాయకులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ డీఎస్పీగా ఇంచార్జి బాధ్యతలు తీసుకున్న తిరుపతిరావును గిరిజన సంఘాల నాయకులు శాలువా, పూల బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ, గిరిజన సంఘాల నాయకుడు దస్రు నాయక్, రాష్ట్ర పీసీసీ నాయకులు బోడ రమేష్ నాయక్, ఎల్ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య శ్రీను నాయక్, 10వ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హరి లాల్ నాయక్, గోర్ సిక్వాడి జిల్లా అధ్యక్షుడు నారాయణ సింగ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవేందర్ నాయక్, ఎల్ హెచ్ పీఎస్ మహబూబాబాద్ మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ టౌన్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కూరపాటి లింగన్నకు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ జంక్షన్ లో లింగన్న మిత్రబృందం ఆధ్వర్యంలో మంగళవారం కార్మిక నాయకుడు, కామ్రేడ్ కూరపాటి లింగన్నమరణానికి సంతాపంగా ప్రకటించి ఘన నివాళి అర్పించారు. కామ్రేడ్ లింగన్న కాశిబుగ్గ ప్రాంతంలో కమ్యూనిస్టు రాజకీయాలను ఒంటపుచ్చుకొని కార్మికవర్గం కోసం ఎన్నో పోరాటాలు ముందుండి నడిపించారని కొనియాడారు. దేశంలో రైతులు, పేద ప్రజలు, ప్రజాస్వామిక వాదుల హక్కులను కాలరాస్తున్న క్రమములో ఎన్నో పోరాటాలను నిర్వహించి అరెస్టులు, జైలు జీవితం కూడా అనుభవించారు. నమ్మిన సిద్ధాంతము కోసం చివరవరకు పోరాట పటిమతో నిలబడగలిగిన నాయకుడు కామ్రేడ్ లింగన్న అని అన్నారు. లింగన్నకు కాశిబుగ్గ లింగన్న మిత్రబృందం ప్రగాడ సానుభూతి, సంతాపం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి డా.కొణతం కృష్ణ అధ్యక్షత వహించంగా గంగుల దయాకర్, గంజి సాంబయ్య, ఆకెన వెంకటేశ్వర్లు, మాటేటి అశోక్ కుమార్, వి.వెంకస్వామి, వెంగల సురేష్, జంగం రాజనర్సయ్య, జంగం సదానందం, శ్రీనివాస్, ఉమ్మగాని గణేష్, పెరుమాండ్ల లక్ష్మణ్, కోట రాజ్కుమార్, కోట సుధీర్, చిమ్మని వేణు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

### అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో నూతనంగా పోలీస్ కానిస్టేబుళు ్లగా ఎంపికై శిక్షణార్థం వివిధ ట్రైనింగ్ సెంటర్లకు వెళెతున్న మొత్తం 137మంది ఎస్సీటీపీసీలో మాహిళా శిక్షణ కానిస్టేబుళ్లు 49, పురుష శిక్షణ కానిస్టేబుళ్లు 88మందికి కిట్ ఆర్టికల్స్ పంపిణీ చేసి శిక్షణకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా పోలీస్కు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని ట్రైనీ కానిస్టేబుళ్లకు సూచించారు. పోలీస్ కానిస్టేబుళ్ల నియామకంలో భాగంగా స్టయిఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికై తొమ్మిది నెలల శిక్షణకు వెళుతున్న ట్రైనీలతో మంగళవారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీతో పాటు, బెటాలియన్ యుసేఫగూడ , సిటీసీ అంబర్ పేట్ లలో తొమ్మిది నెలల శిక్షణ అందజేయబడుతుందని తెలిపారు. నేటి పరిస్థితులకు తగ్గట్లుగా ప్రజలకు సేవలందించే రీతిలో ట్రైనీ కానిస్టేబుళ్లకు శిక్షణ సమయంలో మానసికంగా, శారీరకంగా, అలాగే వివిధ అంశాలపై అవగాహన కల్పించే తరహాలో శిక్షణ అందజేయబడుతుందన్నారు. ఈ శిక్షణతో మీరు పదవీ విరమణ పోందే వరకు ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కోనే పోలీస్ అధికారిగా రూపాంతరం చెందుతారని తెలిపారు. అనంతరం శిక్షణకు తరలివెళ్తున్న ట్రైనీ కానిస్టేబుళ్లకు కిట్ ఆర్టికల్స్ జిల్లా సిబ్బందితో కలిసి అందించడం జరిగింది.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణ 41వ బూత్ అధ్యక్షుడు పెండేలా రామకృష్ణ తండ్రి వెంకటయ్య మృతి చెందగా మంగళవారం పరకాల పట్టణ బీజేపీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, బూత్ అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, దామ సతీష్, బీరం రాజిరెడ్డి, ధర్నా సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నన్నపునేనికి జాతర ఆహ్వానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అమ్మవారి పేట శ్రీ సమ్మక్క –సారలమ్మ జాతర సందర్బంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను కలిసి జాతరకు రావలిసిందిగా జాతర కమిటీ సభ్యులు ఆహ్వానించారు. తప్పకుండా జాతరకు వస్తానని ఆయన కమిటీ సభ్యులు తెలిపారు.

## నూతన సీఐను కలిసిన బీజేపీ నాయకులు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట పోలీస్ స్టేషన్ లో బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు తీసుకున్న సీఐ సుధాకర్ రెడ్డిని కాజీపేట భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పెసరు తిలక్ కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కోవెల జీవన్ ప్రకాష్, 62వ డివిజన్ అధ్యక్షుడు భగవాన్ దాస్ ఉపాధ్యాయ, మాదాసి కాసిం, గుడిబోయిన సారంగపాణి, సారంగం, వసంత్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ అవగాహన సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మార్చి 21న జరిగే ఆర్టీఐ అవగాహన సదస్సు పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్ జీ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, డీఆర్డీఓలు, ఆర్డీవో, డీఈవో, ఎంపీడీవో, ఆర్ఐ, తహసీల్దారులు, ఎంఈఓలు తదితర డిపార్ట్ మెంట్ అధికారులు హాజరుకానున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు అని తెలిపారు. సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005న ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి తెచ్చిందన్నారు. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందవచ్చన్నారు. ఇంతకుముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈ చట్టం ద్వారా ప్రజలందరికి కలిగింది. ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారంతట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి సమాచారం ఇవ్వాలన్నారు. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంలో మ్మొత్తం 6 అధ్యాయాలు, 31సెక్షన్లు ఉన్నాయ తెలిపారు. అలాగే ప్రతి ఒక పౌరుడు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, నామిండ్ల హరీష్, సిలువేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## వేణుగోపాలస్వామి కళ్యాణం



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** ధర్మసాగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వేణుగోపాల స్వామి రుక్మిణి సత్యభామ కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ మహోత్సవం ఆలయ పూజారి వడ్లకొండ రంగాచార్యులు ఆధ్వర్యంలో జరిగింది. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు తరలివచ్చి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## కత్తెరసాల విద్యాసాగర్‌కు గుండెపోటు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మానుకోట మార్కెట్ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ సోమవారం రాత్రి తీవ్ర అనారోగ్యానికి గురైయారు. చాతిలో మంట రావటంలో ఆయనను ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించిన వైద్యులు గుండెకు స్టంట్ లు అమర్చి చికిత్స చేశారు. అనారోగ్య విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నున్న రమణ, మాజీ జెడ్పీటీసీ స్వరూప, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, మైనార్టీ నాయకులు ఆయూబ్, కౌన్సిలర్లు పోటు జనార్ధన్, శరత్, సంధ్యా రమేష్, ఆవదూర్తి మల్లికార్జున్, పచ్చిపాల మలేశం, శ్రీనివాస్, రాంభద్రం, మియా, తదితరులు ఆసుపత్రి చేరుకొని విద్యాసాగర్ ను పరామర్శించారు. ఆయురారోగ్యాలతో తిరిగి కోరుకోవాలని కుటుంబ సభ్యులకు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈవో బసాని శివసాయి, ఎంఈవో మేఘనాథ్, ప్రధానోపాధ్యాయుడు బూర వరుణ్, ప్రధానోపాధ్యాయురాలు సానియా, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశ్నించే తూటా.. తోట పవన్

**కాంగ్రెస్ యువ నేతపై దాడి జరిగి ఏడాది**

**ప్రశ్నించిన పాపానికి ప్రాణం తీసే ప్లాన్**

**హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఘటన**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని పదిమందికి ప్రశ్నించే తత్వాన్ని నేర్పించి, స్థానిక మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అవినీతి దురాగతాలపై కాంగ్రెస్ యువ నేత తోట పవన్ ఉద్యమం చేపట్టాడు. శాసనసభ్యుడిగా ఉండి చేయలేక పోయిన పనుల గురించి ప్రజలకు వివరించి చెప్పాడు. మాజీ ఎమ్మెల్యే ఉండి ఏమీ లాభం లేదు అన్నట్లుగా కరపత్రాన్ని ప్రదర్శించిన పాపానికి బీఆర్ఎస్ నేతలు టార్గెట్ చేశారు. కర్రలతో విచక్షణారహితంగా కొట్టారు. కొన ఊపిరితో విడిచిపెట్టి పారిపోయారు. భగవతుండి అనుగ్రహంతో మృత్యుంజయుడుగా తోట పవన్ తిరిగి లేచాడు.

### మొక్కవోని దీక్షతో ముందుకు..

వరంగల్ ను స్మార్ట్ సిటీగా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని గణాంకలతో సహా వివరిస్తూ తోట పవన్ సోషల్ మీడియా వేదికగా ఎంతో ప్రచారం చేశాడు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్, కేటీఆర్, మంత్రుల పర్యటనల సందర్భంగా నిరసన ప్రదర్శనలు చేపట్టాడు. ప్రశ్నించిన పాపానికి బైండోవర్లు, అరెస్టులు కేసులు అయ్యాయి. అయినా లెక్క చేయకుండా మొక్కవోని దీక్షతో ముందుకు కదిలాడు. ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలిచాడు. యువత రాజకీయాల్లోకి రావాలని నినదించాడు. యువతరం తలుచుకుంటే ఏదైనా సాధించగలమని చూపించాడు. వరంగల్ నగరాన్ని అవినీతి రహిత నగరంగా అభివృద్ధిలో ఉన్నత స్థానంలో నిలపాలన్న సంకల్పంతో ఏడేళ్ల క్రితం యూత్ ఫర్ స్వచ్ వరంగల్ అనే సంస్థను స్థాపించి యువతను ముందుకు నడిపాడు. మహనీయుల విగ్రహాలను అక్కడక్కడ ప్రతిష్టించి పట్టించుకోకుండా వదిలేశారని, వాటిని శుభ్రం చేసే అంశాన్ని అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించాడు.



స్వయంగా స్నేహితులతో కలిసి రంగంలోకి దిగి వరంగల్ నగరంలోని అన్ని విగ్రహాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టాడు.

### ప్రజల తరపున కొట్లాడే యువ నాయకుడు..

నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ప్రజల తరపున నిలబడి కొట్లాడే యువ నాయకుడిగా తోట పవన్ ఎదిగాడు. పేదల కోసం డబుల్ బెడ్ రూముల ఇండ్లు కట్టి ఏళ్లు గడుస్తున్నా అర్హులకు వాటిని ఇవ్వకపోవడంపై గళమెత్తాడు. మాజీ ఎమ్మెల్యేను, ప్రజా ప్రతినిధులను నిలదీశాడు. నగరంలోని మల్టీప్లెక్స్ పార్కింగ్ స్థలాలలో చట్టం ప్రకారం పార్కింగ్ ఉచితంగా ఇవ్వాలన్న నిబంధనను మల్టీప్లెక్స్ యజమానులు తుంగలో తొక్కడం గమనించి దానిపై పోరాటం మొదలు చేశాడు. తనను నమ్ముకున్న వాళ్లకు అండగా నిలబడ్డాడు. వారి కష్టనష్టాల్లో ఆదుకున్నాడు తోడున్నాడు. ఎందరో పేద ఇంటి బిడ్డల పెండ్లిలకు శుభకార్యాలకు అడిగిన వారికి లేదనకుండా బియ్యం నిత్యావసర సరుకులు సరఫరా చేశాడు.కరోనా మహమ్మారి సమయంలో తాను నివాసం ఉంటున్న బాలసముద్రం ఏరియాలో వందలాది మంది పేద ప్రజలకు బియ్యం నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. అలాగే నిరంతరం ఆపదలో ఉన్న వారికి సాయం చేస్తూ వారి తలలో నాలుకలా మారాడు.

### నిరంతర పోరాటమే పవన్ నైజం..



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పరిచయం అక్కర్లేని పేరుగా తోట పవన్ తన పేరును మార్చుకున్నారు. యువ ప్రతిపక్ష నాయకుడి పాత్రను సమర్థవంతంగా పోషించిన క్రమంలో చావుకు దగ్గరగా వెళ్లి మృత్యువు నోట్లో తలపెట్టి వచ్చిన మృత్యుంజయుడు. వరంగల్ నగర సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ బీఆర్ఎస్ నేతలకు పంటికింద రాయిలా మారిన పవన్ తోట ప్రశ్నించే తూటాగా పేరు తెచ్చుకున్నాడు.

## చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు




**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని దౌలత్ నగర్ గ్రామ సమీపంలోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఈ నెల 18న ఓ చిన్నారి బాలిక స్థానిక ఎస్సారెస్పీ కాలువలో అనుమానాస్పదంగా పడి చనిపోయింది. పోలీసులు చాకచక్యం తో బాలిక మరణాన్ని హత్యగా గుర్తించి చివరకు ఛేదించారు. వివరాలలోకి వెళితే పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు గ్రామానికి సదరు బాల నేరస్తుడు చిన్నప్పటి నుంచి తన అన్న వదినల వద్ద సర్కస్ ఆడడానికి వెళ్లేవాడు. వారు తమ జీవన భృతి కోసం గత సంవత్సరం కాలంగా అతని అన్న , వదిన, వారి పిల్లలతో సర్కస్ ఆడడానికి ఊరురా తిరుగుతూ సర్కస్ చేస్తుండే వాడు. వీరితో పాటు అన్న, వదిన ఇద్దరు పిల్లలు సైతం వారితో కలిసి సర్కస్ చేస్తుండేవారు. ఈ క్రమంలో బాల నేరస్తుడు చాలా కాలంగా తమ ఇంటికి పోకుండా వారితోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో కొద్దిరోజుల నుంచి ఇంటికి పోతానని తన అన్నను పలుమార్లు అడిగాడు. ఇందుకు అతడు నిరాకరించడంతో ఎట్లాగైనా ఇంటికి వెళ్ళాలనే భావించిన సదరు బాల నేరస్తుడు ఒక పథకం ప్రకారం ఈ నెల 18న ఉదయం రెండు కుటుంబాలు పర్వతగిరి మండలం ఇస్లావత్ తండాకు సర్కస్ ఆడడానికి వెళ్లడంతో ఇదే అదునుగా భావించి అక్కడ ఒక కెనాల్ కాలువ చూసి దాంట్లో నీళ్లు పోతుండగా అన్న వదినల ఇద్దరి పిల్లలో ఒక చిన్నారిని కెనాల్ కాలువ నీళ్లలో తోయడంతో ఆ పాప చనిపోయింది. ఆ పాప చనిపోతే ఇంటికి తీసుకపోయి అంత్యక్రియలు చేస్తారు, వాళ్లు వెళ్లిపోతే తాను కూడా కొద్దీ రోజులు సర్కస్ అడకుండా ఇంటికి పోవచ్చని ఈ ఘాతకానికి పాల్పడ్డాడు. ఈ కేసును పోలీసులు చివరకు చిన్నారి మరణాన్ని హత్య కేసుగా భావించి ఛేదించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కేసును ఛేదించిన సీఐ రాజగోపాల్, ఎస్సై ఇమ్మడి వీరభద్ర రావు, సహకరించిన సిబ్బందిని మంగళవారం ఈస్ట్ జోన్ డీసీపీ పి.రవీందర్ అభినందించారు.

## పశుసంవర్ధక శాఖ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటరినెరియన్ అసోసియేషన్ 2024 డైరీని పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు డా.మల్లీశ్వరి చేతుల మీదుగా హైదరాబాదులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలోని సంక్షేమ పథకాలు రైతులకు అందుటలో వీరి పాత్ర గణనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ అధ్యక్షుడు బింగి సురేష్ మాట్లాడుతూ వీఎల్ఓ క్యాడర్ కు గెజిటెడ్ హెూదా ఇవ్వాలని, పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అభిషేక్ అసోసియేట్ అధ్యక్షుడు రతన్, కోశాధికారి సుధాకర్ పోచయ్య, వెంకటరమణ, సైదులు, విజయభారతి, బుజ్జమ్మ, లక్ష్మణ్, అజీమ్, ఇతర జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో ముందడుగు సాధ్యం

## జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్



**వరంగల్ వాయిస్, ములుగు :** ఒక మనిషి శక్తివంతమైన ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు ప్రవర్తనలతో ఉన్న సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చునని జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక -పునస్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని, విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని తెలిపారు. విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని డాక్టర్ అశోక్ పరికిపండ్ల కోరారు. మంగళ వారం ములుగు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కాలేజీ లో ప్రిన్సిపాల్ శారద అధ్యక్షతన జరిగిన పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రేరణ కార్యక్రమంలో డా అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విశిష్ట అతిథి వనప్రేమి అవార్డు గ్రహీత, ప్రముఖ పర్యావరణ వేత్త గోకా రామస్వామి మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుటకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట్ ల సంఘం సహకారంతో నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141లలో సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు, చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు . తాత్కాలికమైన సమస్యల వల్ల శాశ్వతమైన జీవితానికి చరమాంకం పాడవద్దని, ఆత్మహత్యలకు చేరువ కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పి.సహజ, వైస్ ప్రిన్సిపాల్ వీపీ గ్లోరి, ఉపాధ్యాయులు రజినీ రెడ్డి, ఉమా, శ్రీవాణి, శిరీష, సుష్మా, రజిని, కవిత, ఆస్మా, రజితలతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కాజీపేటలో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట పట్టణంలోని 62వ డివిజన్ సోమిడి ఎస్సీ కాలనీ, ఎస్సీకాలనీ శ్మశాన వాటికను, పలు కాలనీలను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తో కలిసి ప్రతికాలనీలను సందర్శించారు. కాలనీ సమస్యలను సందర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే, కార్పొరేటర్ కు స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ 62వ డివిజన్ లో ఎస్సీ కాలనీలో ప్రతి గల్లీలో ఉన్న అన్ని పెండింగ్ సమస్యలను శాశ్వత పరిష్కారం చేయాలని ఎమ్మెల్యేకు దగ్గరుండి చూపించి, వీలైనంత వేగంగా అభివృద్ధి చేయాలని, 62వ డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డివిజన్ సమస్యలన్నీ వీలైనంత త్వరలో కాలనీలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీసయ్యద్ రజాలి, పీఏసీఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్య యాదవ్, అంకుష్, సుంచు అశోక్, జయకర్, వీరస్వామి, సిరిల్ లారెన్స్, సుధాకర్, నీలక్క, రవికిరణ్, బైరబోయిన రమేష్, దొంగల కుమార్, అశోక్, శివరాం, బోంద్యల్, కిరణ్, రేవంత్, నవీన్, రమేష్, కిరణ్, కిషన్, యాసిన్, చిన్న, రంగు సుధీర్, ప్రశాంత్ రెడ్డి, రవి, మహిళ నాయకురాలు, ఎస్సీ కాలనీ పెద్దలు, ఎస్సీ కాలనీ మహిళా సోదరీమణులు, ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు, కాలనీవాసులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, 62వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు మజ్జిగ వితరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మంత్రి కొండా దంపతుల ఆదేశం మేరకు మేడారం జాతరకు విచ్చేస్తున్న భక్తులకు మజ్జిగ వితరణను టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు నాయకత్వంలో మేడారం జాతరకు విచ్చేసిన భక్తులకు వరంగల్ బస్టాండ్ లో మజ్జిగ వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్, పెండ్యాల రవికుమార్, మహిళా కాంగ్రెస్ నాయకులు గూడ శారద, పొడి శెట్టి సరళా దేవి, రామగిరి శ్రీవిద్య, తురక పద్మ, కాంగ్రెస్ నాయకులు సర్దార్ జస్వీర్ సింగ్, కొండమీది సదానందం, కట్కూరి అన్వేష్, పోలేపాక సన్నీ, దౌడు నాగరాజ్, మంద యశ్వంత్ సేన, కేతరాసి విష్ణు, మంద ఇమ్మానియేల్, చిమ్మని కోటేశ్వర్, గుగులోతు భిక్షపతి, ఇంజమూరి కుమార్ స్వామి, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ విభాగ్ కన్వీనర్ అయితే నిఖిల్, జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక పోకడలతో ముందుకు సాగింది. ఈ ప్రభుత్వమైన సోయి తెచ్చుకొని విద్యార్థుల పక్షాన ఉంటుందని ఆశిస్తే, విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు వెళుతుందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వాన్ని విద్యార్థులు అందరం కలిసి ఏ విధంగా గద్దె దించారో, విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతే అదే విధంగా ఈ ప్రభుత్వాన్ని కూడా గద్దె దింపడం ఖాయమన్నారు. ఈ ప్రభుత్వం సోయి తెచ్చుకొని ఇకనైనా స్కాలర్ షిప్ లు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున మంత్రుల, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులను, ప్రజా భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాళ్లపల్లె అరుణ్, నమిత, జోనల్ ఇంచార్జి శ్రవణ్ కుమార్, గాంధీ, రోహిత్ సాయి ప్రకాష్, మణికంఠ, రేవంత్ అభిరామ్, భరత్, సర్దార్, వంశీ, తిరుపతి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల రాజయ్యకు ఘన స్వాగతం



**వరంగల్ వాయిస్, మడికొండ :** తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా వరంగల్ జిల్లా విచ్చేసిన సిరిసిల్ల రాజయ్యని వర్ధన్నపేట శాసనసభ్యుడు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్థానిక మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు, స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి మంగళవారం మడికొండ చౌరస్తాలో పూల బొకే, శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్, వినయ్, సామ్యూల్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ టైంలో తొలగించిన ఉద్యోగులను తీసుకోవాలి

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం



**వరంగల్ వాయిస్, రాజన్న సిరిసిల్ల జిల్లా :** నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న ఆల్ క్యాడర్ ఉద్యోగులను కొంతమందిని కోవిడ్ సమయంలో తొలగించారని, వారిని వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని, ఎక్కడ కాళీ ఉన్నచోట విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మంగళవారం కలిసి ఏఐటీయూసీ నాయకులు కోరారు. కరోనా టైంలో ఉన్నత స్థాయిలో సేవలందించి గర్భిణీ స్త్రీలుకు ఉన్న చిన్న పిల్లలు ఉన్న ఇండ్లల్లో వదిలేసి విధులు నిర్వహించారని వివరించారు. కాబట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వారిని విధులకు తీసుకోవాలని ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించి , ప్రభుత్వమే వెంటనే కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి, నేరుగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఎం జిల్లా నాయకులు ప్రెసిడెంట్ రాణి, నవీన్, లక్ష్మీ, నీలిమ, దేవత, జ్యోతి, సరోజ శ్రీలత, శ్రీనివాస్, వెంకటరమణ, సరిత, రాజేశ్వరి, ప్రవీణ్, దీపిక, జోత్స్న తదితరులు పాల్గొన్నారు..

# బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గడ్డం మహేందర్



వరంగల్ వాయిస్, మడికొండ : కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థి ఉద్యమనాయకుడు, ఏబీవీపీ నేత హనుమకొండ జిల్లా, మడికొండ వాసి గడ్డం మహేందర్ కు రాష్ట్ర బీజేపీలో కీలకస్థానం లభించింది. భారతీయ జనతాపార్టీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ దళితమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గడ్డం మహేందర్ ను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులను జారీచేశారు. 2007లో కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీచేస్తున్న సమయంలో ఏబీవీపీలో చేరిన మహేందర్ అనతికాలంలోనే ఏబీవీపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రెసిడెంట్ గా, 2008లో జోనల్ ఇంఛార్జిగా, 2009 ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం 2010లో భారతీయ జనతా పార్టీలో చేరి క్రియాశీల కార్యకర్తగా 2021 గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ కార్పొరేటర్ గా పోటీచేసి ఓటమిపాలయ్యారు. దళితమోర్చ రాష్ట్ర అధికారప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తనను గుర్తించి అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కలెక్టర్ ప్రావీణ్యను కలసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ సంధ్యారాణి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన జి.సంధ్యారాణి మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. జిల్లా కలెక్టర్ సంధ్యారాణికి శుభాకాంక్షలు తెలిపారు.



## నాలో కొత్త పూజను చూస్తారు..

గత ఏడాది ఏప్రిల్‌లో విడుదలైన సల్మాన్ 'కిసీ కా భాయ్ కిసీకి జాన్' తర్వాత పూజా హెగ్డే సినిమా ఒక్కటి కూడా విడుదల కాలేదు. దాదాపు ఏడాది నుంచి తమ అభిమాన తార వెండితెరపై కనిపించకపోవడం పూజా అభిమానులను ఆవేదనకు గురి చేస్తున్న అంశం. అయితే.. ఈ బాధ ఈ ఏడాది అక్టోబర్ 11 వరకేనని, ఆరోజు షాహిద్‌కపూర్‌తో తాను నటిస్తున్న 'దేవ' విడుదల కానున్నదని, అందులో కొత్త పూజాని చూస్తారని మంగళూరు భామ పూజా హెగ్డే అంటున్నారు. తన కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను 'దేవ'లో చేస్తున్నట్టు పూజ చెప్పారు. ఓ హై ఇన్విస్టిగేషన్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తుందని, కథనం షాక్‌కు గురిచేస్తుందని, తన పాత్ర తీరుతెన్నులు ఆడియన్స్‌ని షాక్‌కి లోనుచేస్తాయని పూజా తెలిపారు.





# పెళ్లి పీఠలపై రకుల్..

**గోవాలో పెళ్లి..**

**హాజరు కానున్న పలువురు ప్రముఖులు**

గత రెండేళ్లలో బాలీవుడ్‌లో ఎన్నో సెలబ్రిటీల పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఆ జాబితాలో చేరనుంది. హీరో, ప్రొడ్యూసర్ అయిన జాకీ భగ్నానీని రకుల్ ప్రేమించి పెళ్లి చేసుకోనుంది. ఫిబ్రవరి 21న గోవాలో రకుల్, జాకీ డెస్టినేషన్ వెడ్డింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక దానికోసం రెండు రోజుల ముందే అక్కడికి చేరుకున్నారు. రకుల్, జాకీ.. ఇద్దరికీ బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. అందుకే హిందీ సినీ పరిశ్రమలో వీరిద్దరికీ క్లోజ్ అయిన నటీనటులు ఈ వివాహానికి హాజరు కానున్నారు. అంతే కాకుండా ఒక సీనియర్ నటి ఈ పెళ్లిలో డ్యాన్స్ చేయడంతో పాటు తనకు కాబోయే భార్య రకుల్‌కు ఒక స్పెషల్ సర్‌ప్రైజ్‌ను కూడా ప్లాన్ చేశాడట జాకీ. రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ మూడేళ్ల క్రితం తమ ప్రేమ గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. అప్పటినుండి వీరి పెళ్లి ఎప్పుడా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. చివరగా గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుంది అని రూమర్ మొదలయ్యింది. అది రూమర్ కాదు.. నిజమే అని కన్ఫర్మ్ అయ్యింది. వారి లవ్ స్టోరీపై ఒక ప్రత్యేకంగా పాటను రాయించాడట జాకీ. మయూర్ పూరీ అనే రైటర్‌తో రకుల్, తన ప్రేమకథను 'బిన్ తేరే' అనే పాటను తయారు చేయించాడట. ఈ పాటపై పెళ్లిలో జాకీ స్పెషల్ పెర్ఫార్మెన్స్ ఉంటుందని సమాచారం. ఇది పెళ్లిలో ముఖ్యమైన ఘట్టం కానుంది. తనకు గుర్తుండిపోయే గిఫ్ట్ ఇవ్వాలనే ఆలోచనతో ఈ ఐడియాతో ముందుకొచ్చాడు. సీనియర్ నటి శిల్పా శెట్టి.. తన భర్త రాజ్ కుంద్రాతో కలిసి రకుల్, జాకీల పెళ్లిలో పెర్ఫార్మ్ చేయనున్నట్టు సమాచారం. లక్ష్మి మంచు, ప్రగ్యా జైస్వాల్, అజయ్ దేవగన్.. ఇలా ఎందరో సెలబ్రిటీలు రకుల్, జాకీల పెళ్లిలో సందడి చేయనున్నారు.




## ఆకట్టుకుంటున్న ఆపరేషన్ వాలెంటైన్ ట్రైలర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్ శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో మానుషి చిల్లర్ హీరోయిన్‌గా నటించింది. భారత వైమానిక దళ ధైర్య సాహసాలు, త్యాగాలను ఆవిష్కరిస్తూ యథార్థ సంఘటనల ఆధారంగా 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాన్ని తెరకెక్కించారు. మార్చి 1వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం ట్రైలన్‌ను విడుదల చేసింది తెలుగులో ఈ మూవీ ట్రైలర్‌ను టాలీవుడ్ పవర్ స్టార్ రామ్ చరణ్ విడుదల చేయగా.. హిందీలో సల్మాన్ ఖాన్ రిలీజ్ చేశారు. రామ్ చరణ్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేస్తూ తన తమ్ముడు వరుణ్ తేజ్‌పై ప్రశంసలు కురిపించారు. 'ఎప్పుడూ ప్రయోగాలు చేస్తూ గర్వించేలా చేస్తుంటావ్. ఈ సారి ఇండియా అంతా గర్వపడే సినిమా చేశావ్' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ట్రైలర్‌లోని సీన్లు, విజువల్స్, యాక్షన్ సీన్స్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే. ఎయిర్‌ఫోర్స్ అధికారిగా వరుణ్ తేజ్ చేసిన సాహసాలు ఈట్రైలర్‌లో కళ్లకు కట్టినట్లు చూపించారు. ముఖ్యంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ శిబిరంపై జరిగిన దాడిన, తర్వాత భారత వైమానిక సైన్యం తిరుగుబాటు వంటి సన్నివేశాలతో ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా ఉంది. ఈ చిత్రంలో వరుణ్ ఐఏఎఫ్ అధికారిగా నటిస్తుండగా, రాడార్ ఆఫీసర్‌గా మానుషి చిల్లర్ కనిపించనుంది. మంచినటిగా గుర్తింపు తెచ్చుకున్న రుహానీశర్మ కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్, రినైసన్స్ పతాకాలపై సందీప్ ముద్దా ఈ చిత్రాన్ని నిర్మించారు.

## 'బాబు నెం1. బుల్ షిట్ గయ్

**8న విడుదలకు సన్నాహాలు**

బిగ్ బాస్ ఫేం, యంగ్ ట్యాలెంటెడ్ అర్జున్ కళ్యాణ్, కుషితకల్లపు హీరో హీరోయిన్స్‌గా లక్ష్మణ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బాబు నెం1 బుల్ షిట్ గయ్'. డీడీ క్రియేషన్స్ బ్యానర్ పై దండు దిలీప్ కుమార్ రెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మార్చి 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ట్రైలర్ ను బేబీ చిత్ర నిర్మాత ఎస్. కె. ఎన్ , దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత వివేక్ కూచిభొట్ల విడుదల చేశారు. సాయిరాజేష్ మాట్లాడుతూ 'ఈ సినిమా ట్రైలర్ అద్భుతంగా అనిపించింది. ఒకే ట్రైలర్ లో విభిన్న ఎమోషన్స్ ని చూపించడం బావుంది. సినిమాకి చాలా మంచి పాజిటివ్ బజ్ వుంది. అర్జున్ కళ్యాణ్ లో ఎప్పుడూ ÷ర్ తో ఉంటాడు. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరారు. హీరో అర్జున్ కళ్యాణ్ మాట్లాడుతూ : యూనిక్ కాన్సెప్ట్ తో థ్రిల్లర్, డ్రామాగా రూపొందిన చిత్రమిది. చాలా కష్టపడి మూడు భాషల్లో ఈ సినిమా చేశాం. ఈ ప్రాజెక్ట్ నెక్ట్స్ లెవల్ కి తీసుకెళుతుందని నమ్ముతున్న. చాలా డిఫరెంట్ గా చేశాం. ప్రేక్షకుల తప్పకుండా ఆదరించాలి' అని అన్నారు. అర్జున్ కళ్యాణ్, కుషితకల్లపు చాలా హార్డ్ వర్క్ చేశారు. మంచి సినిమా అవుతుందని దర్శకుడు లక్ష్మణ వర్మ అన్నారు.



# జనసంద్రం





## అమ్మవార్ల దర్శనానికి పోటెత్తిన భక్తజనం

## ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న మేడారం

## బంగారంతో నిండుకున్న గద్దెలు

## కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్

**వరంగల్ వాయిస్, మేడారం :** ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతరైన మేడారం జన సంద్రంగా మారింది. ఇసుకవేస్తే రాలనంత మంది భక్తులు అమ్మవారి దర్శనానికి తరలి వచ్చారు. ఎటూ చూసినా కిలో మీటర్ల దూరం వరకు భక్తులే దర్శనమిస్తున్నారు. బుధవారం కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దె పైకి తీసుకురానున్న నేపథ్యంలో అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అమ్మవార్లకు ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా ఒడిబియ్యం, చీర, సారెతో పూజలు చేశారు. భక్తుల పూనకాలతో పరవశించి పోయారు. అమ్మవార్ల దీవెనల కోసం గద్దెల వద్ద క్యూ కట్టారు. దీంతో మేడారం జనసందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సారలమ్మ రాక సందర్భంగా అమ్మవారి గద్దెల ప్రాంగాణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

### మేడారం పయనమైన పగిడిద్దరాజు..

మేడారం మహా జాతరలో పగిడిద్ద రాజుకు ప్రత్యేక స్థానం ఉంటుంది. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల గ్రామం చుట్టూ దట్టమైన అడవి, కొండల్లో కొలువైన మహారాజు పగిడిద్ద రాజు. పూనుగొండ్ల నుంచి మేడారం అడవి గుండా కాలి నడకన బయలెల్లి సమ్మక్కను వివాహమాడడంతోనే మహా జాతర ప్రారంభమవుతుంది. ఈ నెల 22న జరిగే వివాహానికి సిద్ధపడుతున్న పగిడిద్ద రాజును పెనుక వంశస్తులు కొలుస్తారు. మాఘమాసంలో పడిగల రూపంలో ఉన్న పగిడిద్ద రాజును పెనుక వంశీయులు గిరిజన సంప్రదాయాలతో డప్పు వాయిద్యాల నడుమ శవసత్తుల పూనకాలతో మంగళవారం అటవీ మార్గం గుండా సుమారు 80 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం చేస్తారు. మధ్యలో లక్ష్మి పురంలో బసచేసి మరుసటి రోజు ఉదయం బయలుదేరి మేడారం చేరుకుంటారు. నాలుగు రోజుల పాటు జరిగిన మహా జాతర అనంతరం సమ్మక్క వన ప్రవేశం జరుగుతుంది. అనంతరం పూనుగొండ్లలో పగిడిద్ద రాజు నాగబెల్లి మహా జారత 28,29 మార్చి 1వ తేదీల్లో మూడు రోజులపాటు కన్నుల పండువగా నిర్వహించనున్నారు. దీంతో మేడారం జాతర సమాప్తి అవుతుంది.

### రేపు గద్దెకు చేరనున్న సారలమ్మ..

మేడారంలో తొలి ఘట్టం కన్నెపల్లి నుంచి సారలమ్మ రావడం. మేడారానికి ఏడెనిమి కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్నెపల్లి గ్రామం నుంచి సారలమ్మను తీసుకొచ్చి గద్దెపై నిలపడంతో మేడారం గద్దెలవద్దకు రావడం, ప్రధానంగా కన్నెపల్లి గుడి నుండి కోయ పూజారులు సారలమ్మను బయటికి తెచ్చే విధానం అత్యంత ఆసక్తికరంగా ఉంటుంది. లక్షలాది భక్తుల తన్మయత్వం నడుమ, ముఖ్యంగా ఛత్తీస్ గఢ్ నుంచి వచ్చే ఆదివాసీలు, గుత్తి కోయల నృత్యాల మధ్య సారలమ్మ రావడం ఒక అద్భుత దృశ్యం. కన్నెపల్లి కి చెందిన ఆదివాసీ యువతులు ముందుగా సారలమ్మ గుడికి అలుకుడు పెట్టి ముగ్గులు వేయడంతో ప్రారంభమయ్యే సారలమ్మ రాక, ఇక్కడే ఏర్పాటు చేసిన మేక పోతు జడితి ఇవ్వడంతో మొదలవుతుంది. ముందుగా.. వంశానికి చెందిన వడ్డెలు (కోయ పూజారులుఊ సారలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేస్తారు. ఇది దాదాపు ఒక గంట పాటు ఉంటుంది. అనంతరం అడిషనల్ కలెక్టర్, ఇతర అధికారులు, మేడారం ట్రస్ట్ బోర్డు సభ్యులు పూజలు నిర్వహిస్తారు. అనంతరం, గుడిలోనుంచి తెల్లని వస్త్రంతో తయారు చేసిన హనుమంతుడి బొమ్మతో ఉన్న పతాకంతో వడ్డెలు ఒక్కసారిగా గుడి నుంచి బయటకు రావడం సారలమ్మ రాకకు చిహ్నంగా ఉంటుంది. సారలమ్మతో గుడి చుట్టూ ప్రదక్షణం చేసిన అనంతరం దారిపై పడుకొని ఉన్న వందలాది భక్తులపై నుంచి సారలమ్మను తీసుకెళ్లే వడ్డెలు నడుచుకుంటూ కన్నెపల్లి గ్రామంలో పర్యటిస్తారు. గ్రామస్తులు తమ ఇంటి ముందు సారలమ్మకు నీటిని ఆరపోసి, కొబ్బరికాయలు సమర్పిస్తారు. పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయంతోనే జరిగే ఈ సారలమ్మ ఆగమనం సందర్భంగా కన్నెపల్లి ఆలయంతోపాటు చుట్టూ కనీసం ఒక అర కిలోమీటర్ పొడుగునా భక్తులతో పూర్తిగా నిండి పోతుంది. ముఖ్యంగా ఛత్తీస్ గఢ్ కు చెందిన ఆదివాసీలు తన్మయత్వంతో చేసే శిగాలు గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. కన్నెపల్లి నుంచి బయలు దేరిన సారలమ్మ మధ్యలో ఉన్న జంపన్న వాగులో పారే నీళ్ళనుంచి మేడారం గద్దెలకు చేరుకోవడానికి దాదాపు రెండున్నర గంటలకు పైగానే పడుతుంది. ఇదే సమయానికి గోవింద రాజులు, పడిగెడ్డ రాజులు కూడా మేడారంలోని వారి వారి గద్దెలపైకి చేరుకుంటారు. ఇలా, మేడారం జాతరలోని తొలి రోజు కార్యక్రమం అత్యంత వైభవంగా, పూర్తిగా కోయ గిరిజన సాంప్రదాయంతోనే జరుగుతుంది.

### బంగారంతో నిండుకున్న గద్దెలు..

మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లకు బంగారంతో మొక్కలు చెల్లించుకున్నారు. దీంతో సమ్మక్క, సారలమ్మ గద్దెలు భక్తులు సమర్పించుకునే కానుకలతో నిండుకున్నాయి. దీంతో రంగ ప్రవేశం చేసిన దేవాదాయ శాఖ అధికారులు గద్దెలపై పేరుకుపోయిన బంగారాన్ని తొలగించే పనిలో పడ్డారు.

### కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్..

మంగళవారం ఉదయం నుంచే భక్తులు మేడారానికి పోటెత్తారు. దారులన్నీ మేడారం వైపే అన్నట్లుగా సాగింది. దీంతో ములుగు జిల్లా మహమ్మద్ గౌస్ పల్లి వద్ద కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్ అయింది. భక్తులు గంటల కొద్ది ట్రాఫిక్ లోనే ఇరుక్కుపోయారు.












EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com